# సొంతింటి కల నేర్చడమే
# ప్రజా ప్రభుత్వ లక్ష్యం -మంత్రి జూపల్లి





జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





ఆదివారం, ఏప్రిల్ 26, 2026 పేజీలు :5




-భర్తను కొడవలితో నరికి హత్య చేసిన భార్య

-కామారెడ్డి పట్టణంలో సంచలనం

-గోసంగి కాలనీలో విషాద ఘటన



**నాగర్‌కర్నూల్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు గోసంగి కాలనీలో దారుణ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాలు, వ్యక్తిగత విభేదాల నేపథ్యంలో భార్య తన భర్తను కొడవలితో దాడి చేసి హత్య చేసిన సంఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపింది.
స్థానికుల వివరాల ప్రకారం, గోసంగి కాలనీకి చెందిన కోదండం శివాజీపై అతని భార్య కోదండం లక్ష్మి కొడవలితో మెడపై దాడి చేయడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ప్రాంతమంతా ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది.
సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
ఈ ఘటనకు గల కారణాలపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. కుటుంబ కలహాలే హత్యకు దారితీశాయా? లేక మరే ఇతర కారణాలున్నాయా? అనే దానిపై విచారణ కొనసాగుతోంది.
ఈ సంఘటనతో గోసంగి కాలనీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికులు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు

# మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.




# రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించవచ్చు

## ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు



# సొంతింటి కల నేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం -మంత్రి జూపల్లి

కొల్లాపూర్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ రంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని పర్యాటక సాంస్కృతిక అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.శనివారం కొల్లాపూర్ నియోజకవర్గంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని బడుగుబలహీన వర్గాల కలను నిజం చేయడానికి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.పర్యటనలో భాగంగా మంత్రి జూపల్లి బోడ బండ తండాలో మంజూరైన 35 ఇళ్లలో 3 ఇళ్లకు అలాగే ఎల్లూరు గ్రామంలో మంజూరైన 39 ఇళ్లలో 3 ఇళ్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లు లేని అర్హులైన పేదలందరికీ గూడు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా రూ.22,500 కోట్ల అంచనా వ్యయంతో మొత్తం 4.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, ప్రస్తుత బడ్జెట్ లో రూ.5,500కోట్లను కేటాయించిందని చెప్పారు.అంతకుముందు కొల్లాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు ఆధునిక సాంకేతికతతో అంగన్‌వాడీ సేవలను మరింత బలోపేతం చేయడమే దీని ఉద్దేశమని చెప్పారు.అనంతరం పెంట్లవెల్లి వీపనగండ్ల చిన్నంబావి మండలాలకు చెందిన 70 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకాలు ఎంతో దోహదపడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమాల్లో స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### మ్యాపింగ్ ప్రక్రియను మరింత

# వేగవంతం చేయాలి

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)

దేశవ్యాప్తంగా సమగ్రమైన, పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించాలనే లక్ష్యంతో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్) ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని, ఈ ప్రక్రియను జిల్లాలో మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను తో కలిసి తహసీల్దార్లతో ఎస్. ఐ.ఆర్ పై సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మక్తల్, నారాయణ పేట నియోజక వర్గాలలో ఎన్నికల సంఘం అధికారులు త్వరలో పర్యటించే అవకాశం ఉందని నెలాఖరులోపు మ్యాపింగ్ ప్రక్రియ ను జిల్లాలో 85 శాతం పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా మ్యాపింగ్ ప్రక్రియను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇంటింటికి వెళ్లి సిటిజన్ షిప్ ను చెక్ చేయాలన్నారు. మక్తల్ పట్టణంలోని ఒక పోలింగ్ కేంద్రంలో మ్యాపింగ్ కేవలం 16 శాతం ఉండటంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. బీ ఎల్ వో లు, ఏ ఈ ఆర్ ఓ లు సరిగ్గా పని చేయడం లేదని తన దృష్టికి వచ్చిందని, తహసీల్దార్లు దగ్గరుండి వాళ్ళతో పని తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఒక్క పోలింగ్ కేంద్రంలో కూడా 85 శాతం మ్యాపింగ్ జరగ పోవడం ఏమిటని కలెక్టర్ సమావేశంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. నాలుగైదు రోజుల్లో ప్రక్రియ ను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో కొత్తగా గుర్తించిన 10 ఇసుక రీచ్ లలో సాండ్ రీచ్ అసిస్టెంట్ ను నియమించాలన్నారు.
ఈ సమావేశంలో ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, సీపీవో ఖాఘ వాహన్, మక్తల్, నారాయణ పేట నియోజకవర్గాల పరిధిలోని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించవచ్చు

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)
శనివారం నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్లో జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ. బోయ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ..రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. న్యాయమూర్తి మాట్లాడుతూ జూన్ 20న జరిగే లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. లోక్ అదాలకు కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇదివరకు జరిగిన మార్చ్ 28వ తేదీన జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించి మొత్తం 5149 కేసులు డిస్పోసల్ చేసి నారాయణపేట డిస్టిక్ 18వ ర్యాంకు స్థానంలో ఉన్నాము అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పోలీస్ అధికారులకు అభినందించారు. ఈ ర్యాంకు రావడానికి కృషిచేసిన పోలీసులు అధికారులు జిల్లా ఎస్పీ శ్రీ వినీత్ గారు మరియు కోర్ట్ కానిస్టేబుల్ లను అభినందించారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధావిధిగా కొనసాగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏజెండా లోని అంశాలను క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, ఈ .పి కేసులను, ఎన్ ఐఆక్ట్ పెండింగ్ లో ఉన్నాయా చర్చించారు పెండింగ్లో ఉన్న ప్రతి ఒక్క కేసు ఈ లోక్ ఆదాలత్లో డిస్పోసల్ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. తదుపరి ఎన్ బి డబ్ల్యూకేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండింగ్ లో ఉంటే త్వరగా ఎంక్వయిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయమన్నారు. ముందుగా గౌరవనీయులైన హై కోర్ట్ జుడ్జే ఆదేశానుసారం ముందుగా జైలు లో ఉన్న ఖైదీల కేసులను డిస్పోసల్ చెయ్యాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పి వినీత్ గారు మాట్లాడుతూ మార్చ్ 28న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో పోలీసులందరూ ఏ విధంగా సహకరించి కేసులను పరిష్కరించారో అదేవిధంగా జూన్ 20న జరగబోయే జాతీయ ఉపయోగించుకొని రాజి మార్గం ద్వారా కేసులని తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు శ్రీ బోయ శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ డిఎల్ ఎస్ఎ శ్రీమతి వింధ్య నాయక్, శ్రీ బి.మనోజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, శ్రీమతి సుస్మిత జూనియర్స్ సివిల్ జడ్జి మరియు శ్రీ. అవినాష్ గారు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు ఎస్పీ, డీస్పీ మరియు పోలీస్ సిబ్బంది, ఆర్ అండ్ బి రాములు పాల్గొన్నారు.

# ఖాజీపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్25:నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో శనివారం ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని డిఆర్డిఏ పిడి మొగులప్ప ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులు తమ వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు.మాజీ పిఎసిఎస్ చైర్మన్,మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుళ్ల నర్సిములు,మాట్లాడుతూ "ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.దళారులను నమ్మి మోసపోకండి. నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మంచి ధర పొందండి" అని రైతులకు అవగాహన కల్పించారు.గ్రామ రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వ మద్దతు ధరకు తమ పంటను అమ్ముకోవాలని అధికారులు కోరారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన పంటను వరి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్‌కు రూ.2,389, బి గ్రేడ్‌కు రూ.2,369 ధర లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏం.సాయప్ప ఉపసర్పంచ్ సి.భీమమ్మ,పంచాయతీ కార్యదర్శి ఎండి.షాజిల్,ఏపీఎం కృష్ణవేణి,సిసిలు,జనరల్ సెక్రెటరీ జంగం బాబు,మండల ఉపాధ్యక్షులు సి.చంద్రప్ప, గ్రామ వార్డ్ మెంబెర్స్,,వివోఏలు,గ్రామ ప్రజలు,రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ కూలీలకు ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్స్ (ఓ ఆర్ యస్) ప్యాకెట్ల పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్

మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్25:నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనులో పని చేస్తున్న కూలీలకు ఎండ ఎక్కువగా ఉండడం వలన ఎండ తీవ్రత పెరుగుతుందని గ్లూకోస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన ఖాజీపూర్ గ్రామ సర్పంచ్,వారు మాట్లాడుతూ.
ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పని చేసి ఇంటికి వచ్చన తర్వాత ఈ ఓ ఆర్ యస్ ను నీటిలో కలిపి త్రాగుతే ఒడ దెబ్బకు గురికాకుండా ఉంటారని తెలియజేసారు.అలాగే ఎండలో పని చేసిన లేదా ఎండలో తిరిగే సమయంలో నల్లని వస్తువులు దరించకూడదని వారు సూచించారు.ఎండల పట్ల చిన్న పిల్లలతో పాటు అందరూ జాగ్రత్తగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శ, ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్,మెటీలు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



### అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

గండీడ్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని వెన్నచేడ్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1994-1995 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. సుమారు మూడు దశాబ్దాల తర్వాత ఒకేచోట చేరిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆనందంగా గడిపారు.
ఈ సందర్భంగా వారికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు కమలయ్య, వెంకట్ రెడ్డి, రాములు, మల్లారెడ్డి, షేక్ అలీ, రాములు గౌడ్, గోపాల్ గౌడ్, జనార్దన్ రెడ్డి లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.
కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన శ్రీనివాస్ గౌడ్, హన్మంతు, ఈశ్వరయ్య గౌడ్, వీరేష్ గౌడ్, గోవర్ధన్, అశోక్, వెంకటయ్య, లక్ష్మారెడ్డి, అనంతయ్య, ముకుంద రెడ్డి, రవీందర్, రాఘవేందర్, లక్ష్మీ, రత్నమాల, నిర్మల, అరుణ, జ్యోతి, నీరజ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలో అవగాహన ర్యాలీ

**గద్వాల ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం (ఏప్రిల్ 25) ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు.పాత డీఎంహెచ్ఓ కార్యాలయం వద్ద ఉదయం 9:30 గంటలకు జరిగిన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ బి.నర్సింగ్ రావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.సంధ్యా కిరణమై,వైద్య సిబ్బంది,అర్బన్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.మలేరియా వ్యాధి నివారణపై నినాదాలు చేస్తూ ఆశా కార్యకర్తలు పట్టణంలోని పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించి తిరిగి కార్యాలయానికి చేరుకున్నారు.అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న,ప్రపంచవ్యాప్తంగా మలేరియా దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా ఈ వ్యాధి నిర్మూలనకు,ప్రజల్లో అవగాహన పెంపుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 106 దేశాల్లో 3.3 బిలియన్ మంది మలేరియా ప్రమాదానికి గురవుతున్నారని,2012లో ఈ వ్యాధి కారణంగా 6,27,000 మంది మరణించారని, ముఖ్యంగా ఆఫ్రికా దేశాల్లో పిల్లలు ఎక్కువగా ప్రభావితమవుతున్నారని చెప్పారు. అనంతరం డాక్టర్ సంధ్యా కిరణమై మలేరియా నివారణకు పాటించాల్సిన ముఖ్య జాగ్రత్తలను వివరించారు.దోమల పెరుగుదలను నియంత్రించేందుకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,పాత టైర్లు,కుండలు,కూలర్లు వంటి వాటిని శుభ్రంగా ఉంచాలని సూచించారు.కిటికీలకు మెష్‌లు అమర్చుకోవడం,దోమతెరలు వినియోగించడం అవసరమన్నారు.సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లేటప్పుడు శరీరం పూర్తిగా కప్పే దుస్తులు ధరించడం,దోమలు కుట్టకుండా క్రీములు లేదా వేపనూనె ఉపయోగించడం మంచిదని తెలిపారు.పిల్లలు,గర్భిణీ స్త్రీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు అవసరమన్నారు.జ్వరం,చలి,తలనొప్పి,వాంతులు,ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే రక్త పరీక్ష చేయించుకోవాలని,ప్రారంభ దశలో గుర్తిస్తే మలేరియాను పూర్తిగా నయం చేయవచ్చని సూచించారు.మలేరియా నిర్ధారణ అయిన తర్వాత వైద్యులు సూచించిన మందులను పూర్తి కోర్సు వరకు తీసుకోవాలని,మధ్యలో ఆపితే వ్యాధి మళ్లీ వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక,సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న,ఎన్సిడీ జిల్లా కోఆర్డినేటర్ శ్యాంసుందర్,సీసీ వెంకటేష్,ఏఎస్ఓ తిరుమలేష్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి,ఎంసీహెచ్ సూపర్వైజర్లు,సుబ్బలక్ష్మి,షేక్ అమ్మ,అర్బన్ సెంటర్ సిబ్బంది,హెల్త్ అసిస్టెంట్లు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**
ఉపాధి హామీ కూలీ సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నారాయణపేట మండల ఎమ్మార్వో అమరేందర్ కృష్ణ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీల సమస్యలు పరిస్కారం చెయ్యాలని, భూమిలేని కూలీలకు రైతు భరోసా ఇవ్వాలని, 2006 నా ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేస్తూ వచ్చింది. బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత ఈ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ, కూలీలకు 100 రోజుల పని దినాలను తగ్గిస్తూ, వేతనం రోజువారీగా 35 నుంచి 100 , 200 రూపాయల్లో మాత్రమే చెల్లిస్తూ వస్తున్నారు. దినసరి కూలి సరిపడక అలాగే గిట్టుబాటు పథకంలో ఎన్నో సాంకేతిక లోటు పాట్లు జరుగుతూ వచ్చాయి. పని దినాలు తగ్గిపోతూ వేతనాన్ని తగ్గిస్తూ వచ్చారు. వీటి వలన ఈ పథకానికి కూలీలను దూరం చేయడమే, ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ కొత్తగా రామ్‌బిజీ బిరామ్ పేరు తో పథకాన్ని తీసుకొచ్చింది. ఈ




పథకాన్ని పాత పేరుతో కొనసాగించాలి. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చెయ్యాలి. నాట్లు, కోతలు, కలుపులు వివిధ వ్యవసాయ అవసరాలకు ఉపాధి హామీ పథకాలను అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాము.

## శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వమే పూర్తిగా ఆదుకోవాలి-50లక్షల పరిహారాన్ని చెల్లించాలి.

**అందుకు బాధ్యులైన రవాణా శాఖ మంత్రి తో సహా మేనేజ్మెంట్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలి కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ డిమాండ్.**

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**

ఆర్టీసీ మేనేజ్మెంట్ చేతకానితనం వల్ల రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన రాయిత్యం వల్ల అనుకూని పరిస్థితుల్లో సమ్మెలోకి దిగిన ఆర్టీసీ కార్మికుల మొదటి రోజే బలవంతంగా ప్రభుత్వము మరియు మేనేజ్మెంట్ కలిసి ఆర్టీసీ డ్రైవర్ల స్థానంలో కొత్తగా నిరుద్యోగులను శిక్షణ లేని వాళ్లను డ్రైవర్గా ఏర్పాటు చేసుకోవడం వల్ల ఆత్మనున్యత భావంతో బలహీన వైఖరితో ప్రభుత్వం ఎటుపోయి మా కుటుంబాలను ఏమి చేస్తుంది అనే భయంతో బలవన్ మరణానికి గురైన ఆత్మహత్య పాల్పడిన శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వమే పూర్తిస్థాయిలో ఆదుకోవాలని వారి కుటుంబానికి నష్టపరిహారంగా 50 లక్షల రూపాయలను ఇవ్వాలని వారి ఇంటిలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ డిమాండ్ చేశారు.

మసిబూసి మారేడు కాయ చేసి లేని లాభాలను కాగితాల పైన సృష్టించి కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చాల్సిన సమయం వచ్చేసరికి చేతులెత్తేసి విధి లేని పరిస్థితిలో సమ్మెకు దిగవలసిన పరిస్థితులను కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం తరఫున చర్చల్లో పాల్గొన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు వెంటనే రాజీనామా చేయాలని కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చడంలో మేనేజ్మెంట్ నిర్లక్ష్య వైఖరిని మరియు చేతగానితనానికి బాధ్యులుగా బాధ్యులైన వారు వెంటనే ఆయా స్థానాల నుండి రాజీనామాలు చేయాలని రఘువీర్ యాదవ్ గారు డిమాండ్ చేశారు.
భవిష్యత్తులో పాత ముఖ్యమంత్రి సమ్మె చేసిన వారి పైన ప్రతీకార్య చర్యగా రాజ్యాంగ హక్కు అయినా సమ్మె యూనియన్ ఏర్పాటు చేసిన వైనాన్ని కొత్త ప్రభుత్వం కొనసాగించకుండా వెంటనే ఆర్టీసీలో యూనియన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# పార్థిక దేహానికి నివాళి



**అచ్చంపేట ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి)**
లింగాల మండల కేంద్రానికి చెందిన ఇరుకు సుధాకర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఉంటూ గత కొన్ని నెలల నుంచి అనారోగ్య బారిన ఉండడంతో, ఆయన శనివారం మృతి చెందడం జరిగింది. ఈ సంఘటన తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రావు మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళిని అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు సుధాకర్ మరణించడం చాలా బాధాకరంగా ఉందని ఆయన కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ గౌడ్ వెంకటయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.–

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



అచ్చంపేట ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కూడా కృషి చేయాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు అన్నారు. శనివారం లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్టీకి వెన్నుముక్కలాగా ఉంటూ, ముందుకు వెళ్లే వారికి తప్పనిసరిగా భవిష్యత్తులో మంచి స్థానాన్ని పొందుతారని అన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షునిగా రామచందర్ని నియమించడం జరిగింది. గ్రామ అధ్యక్షునికి సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**అచ్చంపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**
యువతి యువకులు క్రీడల్లో పాల్గొంటే వారికి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రావు అన్నారు. లింగాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో క్రీడల పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థుల క్రీడల్ని తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు యువకులు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొని, క్రీడా నైపుణ్యాన్ని అందుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆకస్మిక తనిఖీ వృద్ధాశ్రమం మరియు బాలసదనం

## – అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)

శనివారం నారాయణపేట పట్టణంలోని బారం బావి దగ్గర ఉన్న వృద్ధాశ్రమం మరియు బాలసదనం హోమ్ నీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అవినాష్ అకస్మాత్తుగా తనకి చేశారు. ఈ సందర్భంగా అందరు హోమ్ లో ఉన్నారా హాజరు పట్టికను పరిశీలించారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు. తదుపరి వృద్ధులని ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హోమ్ లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వృద్ధులకి మరియు చిల్డ్రన్స్ కి ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా సంబంధిత అధికారికి వెంబడే తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టర్లను, సీసీటీవీ ఫుటేజ్ లను, మూవ్మెంట్ రిజిస్టర్స్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్స్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెప్పుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు చూశారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్, గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు రోజు కూరగాయలు ఫ్రెష్ గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు.



ఎప్పటికప్పుడు టాబ్లెట్స్, సిరాప్ లు ఎక్స్పైరీ డేట్ చూసారు, బెడ్ షీట్స్, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. లైట్స్ మరియు ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయ చూసారు, ఏలాంటి వస్తువులు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచాలన్నారు. చిల్డ్రన్స్ కి మరియు వృద్ధులకు అరటి పండ్లని అందజేశారు. సొంత బంధువులు గాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా అలాగే పిల్లలు మరియు వృద్ధుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడుతూ 24 హౌర్స్ అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)

నాడు ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె జయచంద్ర మోహన్ గారి ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం ప్రాంగణం నుండి అవగాహన ర్యాలీని జండా ఊపి ప్రారంభించడం జరిగింది ఇట్టి అవగాహన ర్యాలీ సావర్కర్ చౌరస్తాకు చేరుకొని అక్కడ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీకాంత్ గారు మాట్లాడుతూ మలేరియా వ్యాధి అనాఫిలిస్ ఆడ దోమ వల్ల వ్యాపిస్తుందని ఈ వ్యాధి యొక్క ముఖ్య లక్షణం చలితో కూడిన జ్వరం ,ఒళ్ళు నొప్పులు, వాంతులు, విరేచనాలు ఉంటాయని తెలియజేశారు యూపీఎస్సీ వైద్యాధికారి డాక్టర్ జారాజ్ గారు మాట్లాడుతూ మలేరియా వ్యాధికి నిర్ధారణ పరీక్షలు మలేరియా ఆర్డిటి కిట్ మరియు స్లైడ్ పద్ధతులు ఉన్నాయని డాక్టర్ ద్వారా చికిత్స పొంది పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు డాక్టర్. కె. జయ చంద్రమోహన్ డిఎం అండ్ హెచ్ ఓ గారు మాట్లాడుతూ మలేరియా వ్యాధి ఆఫ్రికన్ దేశాలలో ఎక్కువగా ఉందని మనదేశంలో దీని యొక్క ప్రభావం తక్కువగా ఉందని మన నారాయణపేట జిల్లా లో మూడు సంవత్సరాల లో రెండు కేసులు మాత్రమే నమోదు అయ్యాయని గణాంకాలు తెలుపుతున్నాయని తెలిపారు అదేవిధంగా ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని దోమల ఉత్పత్తిని తొలగించాలని, ప్రతి శుక్రవారం



డ్రైడే పాటించాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్ సి డి కోఆర్డినేటర్ విజయ్ కుమార్ ద్వారా ప్రపంచ మలేరియా దినోత్సవం పై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంసీవీబీడీసీ కోఆర్డినేటర్ అశోక్ కుమార్, సురేష్ బాబు, సూపర్వైజర్ సిబ్బంది తబితా రాణి, శంకర్ ఇంచార్జ్ డెమో శ్రీనివాసులు హెల్త్ అసిస్టెంట్స్ గోవిందరావు, బాల శేఖర్. ఏఎన్ఎం లు శివ శేషమ్మ, కరుణమ్మ, పుష్ప ,రామేశ్వరి, సరస్వతి, పుష్పలత ,మరియు యు పి హెచ్ సి ఆశా కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్స్ (ఓ ఆర్ యస్) ప్యాకెట్ల పంపిణీ.

కొల్లాపూర్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి

పెద్దకొత్తపల్లి మండలంలోని చంద్రబండ తండా గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనులో పని చేస్తున్న కూలీలకు ఎండ ఎక్కువగా ఉండడం వలన ఎండ తీవ్రత పెరుగుతుందని గ్లూకోస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన సర్పంచ్. మాట్లాడుతూ..ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పని చేసి ఇంటికి వచ్చిన తర్వాత ఈ ఓ ఆర్ యస్ ను నీటిలో కలిపి త్రాగుతే ఒడ దెబ్బకు గురికాకుండా ఉంటారని తెలియజేసారు.అలాగే ఎండలో పని చేసిన లేదా ఎండలో తిరిగే సమయంలో నల్లని వస్తువులు దరించకూడదని వారు సూచించారు.ఎండల పట్ల చిన్న పిల్లలతో పాటు అందరూ జాగ్రత్తగా ఉండాలని కోరారు.



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కళావతి త్ చిట్టి శంకర్ నాయక్ ఉపసర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్ పంచాయతీ కార్యదర్శి మహేష్ ఆశా వర్కర్ జ్యోతి కేతావత్ భాస్కర్ కేతావత్ సోమనాథ్ నరసింహ రామశీల ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

13

# లేబర్ కోడ్స్ రద్దుతో మేడే జరుపుదాం




గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 25:జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే గోడప్రతులను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ,లేబర్ కోడ్స్ రద్దు నినాదంతో 140వ మేడే దినోత్సవాన్ని జరుపాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అమెరికా చికాగో కార్మికుల పోరాట ఫలితంగానే 8 గంటల పని విధానం సాధ్యమైందని తెలిపారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను దెబ్బతీస్తాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఇంటర్ టాపర్లకు కాంగ్రెస్ నేతల సత్కారం



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 25:

ఐజ పట్టణంలో ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ఆరుగురు టాప్ విద్యార్థులను శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమనీ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు,మాస్టర్ షేక్షావలి ఆచారి ఆధ్వర్యంలో జరిగింది.సీఐ శంకర్,ఎస్ఐ మల్లేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన శ్రీశేష దాసుల ఆరాధన ఉత్సవాలు

మల్దకల్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):ప్రముఖ కర్ణాటక వాగ్గేయకారులలో ఒకరైన మల్దకల్ శ్రీశేష దాసుల 141 వ,ఆరాధన ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి.శ్రీ శేషదాసుల సన్నిధానంలో వారి ముని మనుమలైన దీరేంద్ర దాస్,రాఘవేంద్ర దాస్, విష్ణుదాస్ ఆధ్వర్యంలో ఉత్తరారాధన సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయిచూర్ శేషగిరి దాస్ హాజరై దాసవాణి కార్యక్రమం ద్వారా పురందరదాసు,విజయదాస్,గోపాలదాసుల,శేషదాసుల సంకీర్తనలు ఆలకించగా పలువురుని మంత్రముగ్ధులను చేసింది. అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,మోహన్ రావు శ్రీనివాస చారి,మధుసూదనాచారి,పట్వారీ అరవిందరావు,బాబురావు,తదితరులు పాల్గొన్నారు.



# గద్వాల జిల్లాలో డీజిల్, పెట్రోల్ కొరత

### -ఎన్ హెచ్ 44 హైవే పై వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 25:
జోగులాంబ గద్వాల జిల్లాలో శనివారం రోజు డీజిల్,పెట్రోల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది.జిల్లాలోని పలు పెట్రోల్ బంకుల్లో డీజిల్ ,పెట్రోల్ నిల్వలు తగ్గిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొన్ని ప్రాంతాల్లో డీజిల్ పూర్తిగా అయిపోవడంతో మరియు పెట్రోల్ కూడా కొన్ని బంకుల దగ్గర లేకపోవడంతో రైతులు,రవాణా వాహనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.జిల్లాలో సాగు పనులు వేగంగా సాగుతున్న సమయంలో ఈ కొరత మరింత సమస్యగా మారింది.ట్రాక్టర్లు,హార్వెస్టర్లు వంటి వ్యవసాయ యంత్రాలకు డీజిల్, పెట్రోల్ అందక రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇక ఎన్ హెచ్-44 పై కూడా ఇదే పరిస్థితి నెలకొంది.హైవే వెంట ఉన్న పలు పెట్రోల్ బంకుల్లో డీజిల్,పెట్రోల్ అందుబాటులో లేకపోవడం లేదా పరిమితంగా ఇవ్వడం వల్ల లారీలు,బస్సులు మధ్యలోనే ఆగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.దీని వల్ల రవాణా వ్యవస్థపై కూడా ప్రభావం పడుతోం
పెట్రోల్ బంక్ నిర్వాహకుల ప్రకారం ఆయిల్ కంపెనీల నుంచి సరఫరా ఆలస్యం కావడం ప్రధాన కారణంగా తెలుస్తోంది.అయితే అధికారులు త్వరలోనే సరఫరా సక్రమంగా జరుగుతుందని చెబుతున్నారు.గద్వాల జిల్లాలో డీజిల్ కొరత తాత్కాలిక సమస్యగా ఉన్నప్పటికీ,రైతులు మరియు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



## నర్సరీలను పరిశీలించిన ఎం.పి.డి.ఓ చెన్నమ్మ



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ మండల పరిధిలో శ్రీపూర్ గ్రామ పంచాయతీ లోని ఊరచెరువు ఫీడర్ ఛానల్ నుశనివారం ఎంపీడిఓ చెన్నమ్మ పరిశీలించి ఎండలుఎక్కువ ఉన్నందున ఉపాధి కూలీలు ఉదయం 6 గంటల లోపు పనిలో ఉండాలన్నారు.కూలీలు వేతనం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేయగా రెండు మూడు రోజుల్లో ఖచ్చితంగా డబ్బులు మీ అకౌంట్ లోకి వస్తాయని అన్నారు.తదుపరి నర్సరీ పరిశీలించి మొక్కలు జర్మినేషన్ రాని బెడ్స్ లో లోకల్ సీడ్స్ నాటుటకు,ఉదయం సాయంత్రం నర్సరీ బెడ్ లకు నీళ్లు పట్టించాలాన్నారు

## అమ్మాయిలకు ఉచిత కరాటే శిక్షణ

### -మాస్టర్ స్వాతి రవి



నాగర్ కర్నూల్ :
ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హై స్కూల్ గ్రౌండ్ లో ఉదయం 6:00 గంటల నుండి 7:00 గంటల వరకు 6 సంవత్సరాల నుండి 50 వయసు గలఅమ్మాయిలకు,మహిళలకు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కరాటే,తైక్వాండో శిక్షణ ఇవ్వబడుతుందని మాస్టార్ స్వాతి ప్రకటనలో తెలిపారు.నేడు అమ్మాయిలపై దాడులు,అత్యాచారాలు,వేధింపులు,హత్యలు జరుగుతున్నాయి వీటిని ఎదుర్కోనేందుకువిద్యార్థినిలు,యువతులు,మహిళలు,కరాటే నేర్చుకోవాలని,అమ్మాయిలు రక్షించుకోవడానికితనకు తాను సెల్ఫ్ డిఫెన్స్,పంచ పవర్,కిక్స్,బ్లాక్స్,ఫిట్నెస్,కర్ర సాము,నాన్ చాక్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వివరాలకు 9703047933-9966979309 నెంబర్లలో సంప్రదించాలని కొరారు.

# స్వచ్ఛ ఇంధనం వాడుదాం-భూమిని కాపాడుదాం

### -లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ

నాగర్ కర్నూల్ : 25 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న పర్యావరణ సేవావారంలో భాగంగా శనివారం స్వచ్ఛ ఇంధన అవగాహన"స్వచ్ఛ ఇందనం వాడదాం-భూమిని కాపాడదాం" అనే అంశం పై ప్రజల అవగాహన కొరకు ప్రచురించిన కరపత్రాలను లయన్స్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ మెంబర్ షిప్ కోఆర్డినేటర్ హకీమ్ విశ్వ ప్రసాద్ తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా రాధాకృష్ణ మాట్లాడుతూసూర్యుడు మన పవర్ హౌస్ అని చెత్త నుండే గ్యాస్ ఉత్పత్తి చేయవచ్చని ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకుంటే కరెంట్ బిల్లు తగ్గడంతో పాటు ప్రభుత్వ సబ్సిడీ లభిస్తుందనిఅన్నారు.అనంతరం హకీమ్ విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ గీజర్‌కు బదులు సోలార్ వాటర్ హీటర్ వాడితే విద్యుత్ బిల్లు తగ్గుతుందని, వంటింటి చెత్తను బయోగ్యాస్ ప్లాంట్‌లో
వినియోగించి వంటగ్యాస్ తయార్ చేసుకోవచ్చునివ్యవసాయంలో సోలార్ పంపులు,సోలార్ దీపాల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.




ఎల్ ఈ డి బల్బులు,సోలార్ లాంతర్లు వాడటం, వాడని స్విచ్‌లు ఆఫ్ చేయడం ద్వారా ఇంధనం ఆదాచేయవచ్చని సౌరశక్తి,పవనశక్తి,జల విద్యుత్, జీవ ఇంధనం వంటి స్వచ్ఛ ఇంధన వనరులను ఎక్కువగా వినియోగించి కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలని

# మలేరియా నిర్మూలనే లక్ష్యం

### అవగాహనతోనే సాధ్యం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి బ్యూరో).
ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కుమ్మరివాడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా వ్యాధిపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కృష్ణ మలేరియా ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2030 నాటికి మలేరియాను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.
మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుందని పేర్కొంటూ, ప్రజలు తమ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమల పెరుగుదలను అరికట్టడం, దోమ కాటును నివారించడం ద్వారా మలేరియాను పూర్తిగా నియంత్రించవచ్చని వివరించారు. జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలందరూ చైతన్యంతో ముందుకు వచ్చి మలేరియా నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్లు హన్మంతు, నాగరాజు శెట్టి, ఏ. నాగరాజు, ఎంపీహెచ్ఈఓలు అశోక్ రాజు, శుభోస్ చంద్రబోస్, శ్రీనివాసులు, రమణ, ఏఎన్ఎంలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.




## రాష్ట్ర మహాసభలో డి బాల్ రెడ్డికి రాష్ట్ర సహకార్యదర్శి పదవి.



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 23 24 25 తేదీల్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభలలో రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి గారిని రాష్ట్ర సహా కార్యదర్శిగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని గోపాల్దిన్నె గ్రామానికి చెందిన డి బాల్ రెడ్డిని రాష్ట్రస్థాయిలో బాధ్యతలు చేపట్టడం పట్ల మండల నాయకులు రైతులు ఆనందం వ్యక్తం చేశారు ఆయన ఎన్నికల్లో ప్రాంతీయ రైతు సమస్యలు రాష్ట్రస్థాయిలో మరింత ప్రాధాన్యం పొందే అవకాశం ఉందని మండల నాయకులు నక్క ఈశ్వర్ తెలిపారు. రాష్ట్ర కమిటీ పై విశ్వాసం ఉంచి కృతజ్ఞతలు తెలుపుతూ రైతు సంక్షేమం కోసం డి బాల్ రెడ్డి సమర్ధవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ నియామకం ద్వారా రైతు ఉద్యమాలకు కొత్త ఊపునిచ్చే అవకాశం ఉందని స్థానిక ప్రజలు పేర్కొన్నారు

## 108 అంబులెన్స్ సిబ్బందికి రిఫ్రెషర్ శిక్షణ తరగతులు క్షతగాత్రులను" గోల్డెన్ ఆవర్" లోపు అంబులెన్సులు ఆసుపత్రులకుచేరుస్తునాయి





### ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్

### జిల్లా ప్రజలకు ఉచిత అంబులెన్స్ సేవలు వినిగించుకోవాలి- సునీల్ కుమార్

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**

నారాయణపేటజిల్లా జిల్లా వివిధ మండలల అంబులెన్స్ లో పనిచేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లకు ( ఆరు రోజుల శిక్షణ),డ్రైవర్లకు( రెండు రోజుల శిక్షణ) తరగతులు మహబూబ్నగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి లోని సెమినార్ హాల్లో జీవీకే ఈఎంఆర్ఐసంస్థ "ఈ ఎం ఎల్ సి విభాగానికి చెందిన పార్వతమ్మ ( శిక్షణ అధ్యాపకురాలు)గారి ఆధ్వర్యంలో ఈఎంటి (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) రిఫ్రెషర్ శిక్షణ అనేది అత్యవసర వైద్య సేవల్లో పనిచేసే నిపుణుల నైపుణ్యాలను మెరుగుపరచడానికి మరియు కొత్త వైద్య పద్ధతులను నేర్పడానికి నిర్వహించే ఒక ముఖ్యమైన ప్రోగ్రామ్.

ఈఎంటి రిఫ్రెషర్ శిక్షణ ముఖ్య ఉద్దేశాలు:నైపుణ్యాల నవీకరణ సిపిఆర్ , గాయాల నిర్వహణ మరియు రోగిని తరలించే పద్ధతుల్లో తాజా మార్పులను నేర్పడం.కొత్త పరికరాల పరిజ్ఞానం: ఆధునిక అంబులెన్స్ పరికరాలను ఉపయోగించడంలో శిక్షణ.అత్యవసర పరిస్థితుల నిర్వహణ: గుండెపోటు, ప్రమాదాలు, శ్వాసకోశ సమస్యలు వంటి క్లిష్ట పరిస్థితుల్లో వేగంగా స్పందించడం. పలు అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పాల్గొన్నారు26

## ఎన్యూమరేటర్స్ అలాట్మెంట్‌లో అవకతవకలు -- ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం

గండీడ్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)సెన్సస్ (జనాభా లెక్కలు) 2027 కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్స్‌కు సంబంధించిన నూదీ (హౌస్ లిస్టింగ్ బ్లాక్) అలాట్మెంట్లలో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆరోపించారు. ఎటువంటి స్పష్టమైన ప్రామాణికత లేకుండా, ఒకచోట సీనియారిటీని పరిగణలోకి తీసుకోగా, మరొకచోట వర్కింగ్ ప్లేస్ ఆధారంగా, ఇంకొన్ని చోట్ల వివిధ విధాలుగా అలాట్మెంట్లు చేయడం అన్యాయమని తెలిపారు.

గ్రామపంచాయతీ యూనిట్‌ను ప్రామాణికంగా తీసుకొని, వర్కింగ్ ప్లేస్‌లో సీనియారిటీ ప్రకారం ఎన్యూమరేటర్స్‌ను అలాట్మెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. సీనియర్ ఉపాధ్యాయులను పక్కనపెట్టి జూనియర్లకు అలాట్మెంట్ ఇవ్వడం సమంజసం కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం ఉన్న అవకతవకల అలాట్మెంట్లను వెంటనే రద్దు చేసి, కొత్తగా పారదర్శకంగా అలాట్మెంట్ చేయాలని కోరారు. లేని పక్షంలో ఎంఆర్వో కార్యాలయాన్ని ముట్టడించేందుకు సిద్ధమని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు., టి.ఎస్.యు.టి.ఎఫ్., టి.పి.యు.ఎస్., పి.ఆర్.టి.యు తెలంగాణ, టి.ఎస్.సి.పి.ఎస్.ఈ.యు నాయకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకుసాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇచ్చేవరకు పోరాటాన్ని కొనసాగించండి

### పోడు భూముల సదస్సులో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏం ధర్మానాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం బాల్యా నాయక్

**కొల్లాపూర్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులు సాగు చేస్తున్న ఫారెస్ట్ భూములకుకు పట్టాలు ఇచ్చే వరకు పోరాటని కొనసాగించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మనాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం బాల్య నాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ముక్కుడిగుండం గ్రామంలో పోడు భూముల సమస్యలపై సదస్సు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు అశోక్ నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమాన్ని

ఉద్దేశించి తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ధర్మానాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం బాల్యం నాయక్ మాట్లాడుతూ ముక్కిడి గుండం గ్రామ శివారులో 300 ఎకరాల భూమి 70 కుటుంబాలు సాగు చేస్తున్నారు నీటికి గిరిజనులకు పట్టాలు ఇవ్వకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తుందని వారు విమర్శించారు ఈ భూ సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటానికి కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు అనంతరం మొగుడిగుండం శివారులో గిరిజల్లు సాగు చేస్తున్న భూములకు తెలంగాణ గిరిజన సంఘం బృందండం శివారులో భూములకు చేస్తున్న ఇంకుడి గుండ్న?దేశించినిచ్చారచే వరక్న?జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం బాల్య నాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో రెండు ప్రభుత్వాలు విఫలమైందని వారు విమర్శించారు తెలంగాణ రాష్ట్రంలో 7 లక్షల ఎకరాలకు పట్టా ఇవ్వాల్సింది ఉందని గుర్తు చేశారు ముకుడిగుండం గ్రామంలో 300 ఎకరాలకు 70 మంది రైతులకు తరతరాల నుండి సాగు చేస్తున్న భూములకు నేటికీ ప్రభుత్. గిరిజనులు వారితో పాటు ఉన్నారు




## ఖాజా సయ్యద్ వహీదుద్దీన్ షా ఖాద్రి ఉర్స్ ఘనంగా ప్రారంభం



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్‌నగర్ జిల్లా కొస్గి రోడ్‌లోని చిన్న దర్పల్లి ఖాంకా-ఎ-హష్మీలో హజ్రత్ ఖాజా సయ్యద్ మొహమ్మద్ వహీదుద్దీన్ షా ఖాద్రి (ఆర్.ఏ.) వారి 34వ ఉర్స్-ఎ-షరీఫ్ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు నాలుగు రోజుల పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో వైభవంగా కొనసాగనున్నాయి. మొదటి రోజు శనివారం ఆసర్ నమాజ్ అనంతరం ఘుస్ల్-ఎ-షరీఫ్ నిర్వహించారు. ఆదివారం మగ్రిబ్ తర్వాత సందల్-ఎ-మాలి కార్యక్రమం జరగనుంది. సోమవారం ఇషా నమాజ్ అనంతరం జష్న్-ఎ-చిరాఘాన్, జల్సా-ఎ-ఫైజాన్-ఎ-ఔలియా, మెహ్ఫిల్-ఎ-సమా (క్వావ్వాలి) వంటి ప్రత్యేక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకోనున్నాయి. మంగళవారం ఫజర్ నమాజ్ అనంతరం ఖురాన్ పారాయణం, హల్కా-ఎ-షరీఫ్ బదవా, తబర్రుక్ పంపిణీతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఉరుసు సందర్భంగా భక్తులకు అన్నదానం, వసతి సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని ఆశిస్తున్నారు.

## ట్రాక్టర్‌తో దుక్కి దున్నిన మంత్రి జూపల్లి.....



**కొల్లాపూర్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి**

ప్రతినిత్యం ప్రజా పరిపాలన ప్రజల మధ్యలో ఉంటూ బిజీ బిజీగా ఉండే రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. తన పొలంలో ట్రాక్టర్ తో దుక్కి తిని భూమిని చదును చేసే ప్రక్రియను చేపట్టారు. శనివారం కొల్లాపూర్ పట్టణ సమీపంలోని మంత్రి కృష్ణారావు సొంత పొలంలో ట్రాక్టర్‌కు పూజ చేసి తన పొలంలోఖరీఫ్ సీజన్ ముంగిట, తన సొంత వ్యవసాయ క్షేత్రంలో రైతు అవతారమెత్తి సాగు పనులకు శ్రీకారం చుట్టారు.

స్వయంగా ట్రాక్టర్‌ను నడుపుతూ పొలాన్ని దున్ని, విత్తనాలు వేసేందుకు నేలను సిద్ధం చేశారు. రైతుల కష్టాలు తనకు తెలుసని, రైతు దేశానికి వెన్నెముక అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకెళు న్నామని అన్నారు. సేద్యాన్ని లాభసాటిగా మార్చే సమగ్ర వ్యవసాయ విధానాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

## అంతర్జాతీయ వేదికపై మహబూబ్‌నగర్ కళాకారిణి



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో ఘనంగా నిర్వహించిన 5వ అనంతపురి ఇంటర్నేషనల్ డాన్స్ ఫెస్టివల్‌లో మహబూబ్‌నగర్‌కు చెందిన నృత్య గురువు జి. శాంతి తన ప్రతిభను అద్భుతంగా చాటుకుంది. భారత్ భవన్ వేదికగా ఏప్రిల్ 25న జరిగిన ఈ అంతర్జాతీయ నృత్య ఉత్సవంలో దేశంలోని వివిధ రాష్ట్రాల కళాకారులు పాల్గొనగా, శాంతి అందించిన కూచిపూడి నృత్య ప్రదర్శన విశేష ఆకట్టుకుంది. సంప్రదాయ కూచిపూడి శైలిని ఆధునిక అభినయంతో సమన్వయం చేస్తూ చేసిన ఆమె ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ప్రదర్శన అనంతరం పలువురు కళా ప్రియులు, నిర్వాహకులు ఆమె ప్రతిభను ప్రశంసించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కళాకారిణి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణమని స్థానికులు పేర్కొన్నారు. శాంతి సాధించిన ఈ విజయంతో జిల్లా కళాకారులకు మరింత ప్రేరణ లభిస్తుందని అభిప్రాయపడ్డారు.